ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.08.2026 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్-రష్యాల మధ్య ఆర్థిక సహకారం, వాణిజ్యం, ఇంధన రంగాలలో భాగస్వామ్యం మరింత బలపడుతోందని విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ అన్నారు.
2. భారత్ కనీసం 8-9 దేశాలతో వాణిజ్య చర్చలు జరుపుతోందని, ఇవి దాదాపు 15 ట్రిలియన్ డాలర్ల జీడీపీని కలిగి ఉన్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు.
3. ఛత్తీస్‌గఢ్, బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.
4. భారత్, శ్రీలంకల మధ్య కొలంబోలో జరుగుతున్న చివరి క్రికెట్ టెస్టు మ్యాచ్ లో రెండవ రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 8 పరుగులు చేసింది.

-----------------------------------

**FUR REV EVE JAISHANKAR-RUSSIA VISIT**

భారత్-రష్యాల మధ్య ఆర్థిక సహకారం, వాణిజ్యం, ఇంధన రంగాలలో భాగస్వామ్యం మరింత బలపడుతోందని విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ అన్నారు. ఈరోజు క్రెమ్లిన్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జైశంకర్ సమావేశమయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సహకారం, రాబోయే ఉన్నత స్థాయి శిఖరాగ్ర సమావేశాల ఏర్పాట్లపై వారు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తమ సమావేశం సానుకూలంగా ముగిసిందని డా. జైశంకర్ తెలిపారు. బిష్కెక్‌లో జరిగే SCO శిఖరాగ్ర సమావేశంలో రష్యా అధ్యక్షుడిని కలిసేందుకు, బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు

కోసం ఆయనను భారత్‌కు స్వాగతించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు విదేశాంగ మంత్రి తెలిపారు.

**S/B DR JAISHANKAR**

**NSD**

---------------------------

**REV. GOYAL-JAPAN**

భారత్ కనీసం 8-9 దేశాలతో వాణిజ్య చర్చలు జరుపుతోందని, ఇవి దాదాపు 15 ట్రిలియన్ డాలర్ల జీడీపీని కలిగి ఉన్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు.భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ప్రపంచ వాణిజ్యంలో దాదాపు 75 శాతాన్ని కలిగి ఉంటాయని, విశ్వసనీయ భాగస్వామిగా స్థిరపరచడానికి సహాయపడతాయని గోయల్ తెలిపారు.భారత్ భారీ దేశీయ మార్కెట్ ను కలిగి ఉందని, గత నాలుగు సంవత్సరాలలో తొమ్మిది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికిందని జపాన్‌కు చెందిన వ్యాపార ప్రతినిధులకు చెప్పారు.

**NSD**

---------------------------

**VIJAYAWADA VP**

మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాభివృద్ధిని - వ్యవసాయంలో స్వయం సమృద్ధి సాధించడం, దేశీయ ఆవిష్కరణలను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగుగా ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా ముసునూరులోని మొక్కజొన్న అబివృద్ధి సంస్థలో ఈరోజు నూతన మొక్కజొన్న వంగడాన్ని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ రాధాకృష్ణన్... అధిక నాణ్యత గల మొక్కజొన్న కోసం భారత్ హైబ్రిడ్ విత్తన సాంకేతికతపై ఆధారపడిందని అన్నారు. ఈ కొత్త స్వదేశీ వంగడం ప్రపంచ మార్కెట్లకు పాప్‌కార్న్ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి అవకాశాలను కల్పిస్తుందని అన్నారు.

**NSD**

---------------------------

**NSDC- AI AND SKILL TRAINING**

అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కల్టస్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా దేశవ్యాప్తంగా క్లౌడ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని ప్రకటించాయి. ఏడబ్ల్యూఎస్ డిజిటల్ ట్రైనింగ్ కంటెంట్ ద్వారా 1 లక్ష 50 వేల మంది అభ్యర్థులకు ప్రాథమిక ఏఐ క్లౌడ్ పరిజ్ఞానాన్ని అందించడం, అలాగే ప్రోగ్రామ్ ద్వారా 10 వేల మందికి ఇంటెన్సివ్ జాబ్-రెడీ శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ మంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ.. అవకాశాలు భౌగోళిక పరిస్థితులు లేదా నేపథ్యం ఆధారంగా కాకుండా అందరికీ అందుబాటులో ఉండే 'వికసిత్ భారత్' దక్పథానికి ఈ కార్యక్రమం అద్దం పడుతుందని పేర్కొన్నారు. భారతదేశం నూతన ఆవిష్కరణలు, సాంకేతికత ప్రతిభకు గ్లోబల్ హబ్‌గా మారుతున్న తరుణంలో, టైర్-2, టైర్-3 పట్టణాల యువత కూడా భవిష్యత్తు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పొందేలా సన్నద్ధం కావడం ఎంతో కీలకమని ఆయన అన్నారు.

**NSD**

---------------------------

**MEDICAL DEVICE REFORMS**

వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం లక్ష్యంగా వైద్య పరికరాల రంగంలో కేంద్ర ప్రభుత్వం కీలకమైన నియంత్రణ సంస్కరణలను చేపట్టింది. 'వైద్య పరికరాల నిబంధనలు, 2017' లో మూడు ప్రధానాంశాలకు సవరణలు చేసినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సంస్కరణల ద్వారా వైద్య పరికరాల అవుట్‌సోర్స్డ్ స్టెరిలైజేషన్‌కు సంబంధించిన నిబంధనలను సులభతరం చేయడం, పరీక్షా రుసుములను క్రమబద్ధీకరించి దేశవ్యాప్తంగా ఏకరీతి విధానాన్ని ప్రవేశపెట్టడం, క్లినికల్ ఇన్వెస్టిగేషన్ అవసరాల మినహాయింపు కోసం గుర్తించబడిన అధికార పరిధిలో 'యూరోపియన్

యూనియన్'ను చేర్చడం వంటి కీలక మార్పులు చేపట్టారు. ఈ సంస్కరణల ద్వారా నియంత్రణ ప్రక్రియలు మరింత సులభమవుతాయని, సమ్మతి ఖర్చులు తగ్గుతాయని, పారదర్శకత పెరుగుతుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. అంతేకాకుండా, దేశంలో అత్యాధునిక, వినూత్న వైద్య పరికరాలు సకాలంలో అందుబాటులోకి రావడానికి ఇవి దోహదపడతాయని తెలిపింది.

**NSD**

----------------------------

**రేవంత్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో విద్య, క్రీడలు, పెట్టుబడుల సాధనే లక్ష్యంగా తమ విదేశీ పర్యటన కార్యాచరణను రూపొందించుకున్నామని, ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు అందించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేంద్రం, రాష్ట్రాల కలయికే భారత దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ ఇంగ్లాండ్ పర్యటనకు అనుమతినిచ్చిందని, అమెరికా పర్యటన విషయమై కొన్ని పరిపాలనాపరమైన అంశాలు ఎదురయ్యాయని తెలిపారు. తన పర్యటనను రద్దు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై పార్లమెంటులో తమ పార్టీ జాతీయ నాయకులు ఖర్గే, రాహుల్ గాంధీ ప్రస్తావిస్తారని చెప్పారు.

**బైట్ - రేవంత్ రెడ్డి**

**DESK**

----------------------------

**REV. WEATHER IMD - DAY**

ఛత్తీస్‌గఢ్, బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అక్కడ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు - మూడు రోజులలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, కేరళ, మాహె, మధ్య మహారాష్ట్ర ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం

ఉందని కూడా ఐఎండీ హెచ్చరించింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణ, ఉత్తరాఖండ్, విదర్భ, ఈశాన్య ప్రాంతాలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం వరకు అండమాన్ నికోబార్ దీవులు, కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడాన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**REV. EVE TEST IND VS SL**

భారత్, శ్రీలంకల మధ్య కొలంబోలో జరుగుతున్న రెండవది, చివరి క్రికెట్ టెస్టు మ్యాచ్ లో రెండవ రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక తమ తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 8 పరుగులు చేసింది. కాగా భారత్ తన తొలి ఇన్నింగ్స్ ను 9 వికెట్ల నష్టానికి 503 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది.

**NSD**

---------------------------

**PREZ-TEACHERS AWARD**

సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉన్నత విద్యాసంస్థలు, పాలిటెక్నిక్‌లకు చెందిన 21 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులకు జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేస్తారు. ఈ అవార్డు గ్రహీతలలో కేంద్ర ఉన్నత విద్యాసంస్థల నుండి 12 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు, 3 ప్రభుత్వ, 2 ప్రైవేట్ కళాశాలలతో సహ్ రాష్ట్ర విశ్వవిద్యాలయాల నుండి 5 గురు, అలాగే 2 ప్రభుత్వ, 2 ప్రైవేట్ పాలిటెక్నిక్‌ల నుండి నలుగురు ఉన్నారు.

**NSD**

---------------------------

**SANJIO EP-II 24-08-2026**
**FUR REV EVE JAISHANKAR-RUSSIA VISIT**

External Affairs Minister Dr. S. Jaishankar called on Russian President Vladimir Putin at Kremlin today. Indian Ambassador to Russia Vinay Kumar and Joint Secretary (ERS) Mayank Singh were also part of the delegation. **The two leaders discussed ways to strengthen India-Russia ties and expand cooperation across key sectors. The meeting focused on bilateral trade, economic cooperation, and preparations for upcoming high-level summits.**

Speaking at the meeting, Dr S Jaishankar highlighted the strong and growing India-Russia partnership, particularly in the areas of economic cooperation, trade and energy. He conveyed Prime Minister Narendra Modi's greetings and handed over a personal message from Mr Modi. Dr Jaishankar said, the two sides held a meeting of the Intergovernmental Commission earlier in the day and described the outcome as positive. He said, ties between India and Russia have grown significantly across several sectors, including trade, energy, fertilizers and nuclear cooperation.

The External Affairs Minister also said Prime Minister Narendra Modi looks forward to meeting the Russian President at the SCO Summit in Bishkek and welcoming him to India for the BRICS Summit. He added that the two leaders are expected to hold their annual summit at a mutually convenient time.

**(S/B DR JAISHANKAR)**

**SWATI/ANI/PTI/NET/1753**

**SANJIO EP-I 24-08-2026**
**PREZ-TEACHERS AWARD**

President Droupadi Murmu will confer National Awards to Teachers (NAT) on 21 teachers and faculties of Higher Education Institutions and polytechnics on September 5 in New Delhi, on the occasion of National Teachers' Day. The awardees include 12 teachers and faculties from central higher education institutions, 5 from state universities including 3

government and 2 private colleges, and 4 from polytechnics, 2 government and private polytechnics each.

The Award is conferred to teachers and faculty members based on their exemplary performance in areas like teaching-learning effectiveness, outreach activities, research and innovation, and sponsored research, faculty development programmes and consultancy teaching.

Nominations for NAT, 2026 were invited in the online mode through Rashtriya Puraskar Portal and included provisions for self, institutional and peer nomination as part of Jan Bhagidari. Nominations were invited between May 26 and July 20, this year. The selection procedure involved a two-step process, including evaluation by Preliminary Search-cum Screening Committee for initial shortlisting of nominees and selection of awardees from the shortlisted nominees by a Committee of Jury.

**<<<>>> PRIYA/1631**

**BHUVNESH DP-II 24.08.2026**
**REV. GOYAL-JAPAN**

India is in negotiations with at least 8-9 more groups of countries and individual nations that together account for another USD 15 trillion of GDP, Union Commerce and Industry Minister Piyush Goyal said today.

Goyal added that the country's free trade agreements would eventually cover about 75 per cent of global trade and help position India as a trusted partner in global value chains.

India has a large domestic market and it opens its doors to the world with nine free trade agreements signed in the last four years, he said here while addressing business representatives from India and Japan.

These nine agreements cover economies with a combined GDP of USD 60 trillion and 38 developed countries.

The earlier trade pacts with countries, including Japan and Korea , and the Asean region have opened another USD 10 trillion of GDP.

He said that large opportunities for investments in India are there in areas like data centers, manufacturing and artificial intelligence.

The minister added that the increasing economic ties should lead towards balanced trade between India and Japan.

Goyal is leading a large business delegation of over 200 representatives here to boost trade and investment ties between the two countries.

**BISHAL/PTI/1240**

**BHUVNESH DP-1 24.08.2026**

**REV. WEATHER IMD - DAY**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for heavy to very heavy rainfall at isolated places over Chhattisgarh, Bihar, Odisha, East Madhya Pradesh till tomorrow.

The IMD forecast heavy rainfall conditions at isolated places over Coastal Andhra Pradesh, Coastal Karnataka, East Uttar Pradesh, Gangetic West Bengal, Jharkhand, Kerala, Mahe, central Maharashtra, and South Interior Karnataka for the next two to three days. Similar weather conditions are likely to prevail over Tamil Nadu, Puducherry, Karaikal, Telangana, Uttarakhand, Vidarbha and the North Eastern Region for the same period.

The Met department has predicted thunderstorms accompanied with lightning and gusty winds over Andaman and Nicobar Islands, Interior Karnataka, Coastal Karnataka, Rajasthan, Madhya Pradesh, Uttarakhand, Sub Himalayan West Bengal and Sikkim until thursday.

Meanwhile, Delhi and its adjoining areas witnessed heavy rainfall, bringing relief from the hot and humid weather. **Heavy downpour has also disrupted flight operations at Delhi Airport. According to Delhi Airport official, 14 flights have been diverted, including 2 international flights. Passengers are advised to check with their airlines for the latest flight updates.**

**<><>NITIKA/AMAN/1337 HRS**

**SANJIO EP-II 24.08.2026**

**REV. EVE TEST IND VS SL**

**In Cricket, Dhruv Jurel produced a magnificent unbeaten century as India declared their first innings at 503 for nine against hosts Sri Lanka on a rain-disrupted second day of the second and final Test in Colombo. In reply, Sri Lanka were ....... for ....... in their first innings, when reports last came in.**

**For India, Dhruv Jurel produced a flawless display of risk-free batting to score unbeaten 115. Devdutt Padikkal had provided the foundation with a commanding 117 yesterday. With the series already tilted 1-0 in India's favour, the visitors have strengthened their position with a commanding total.**

Heavy rain brought an early end to the second session on day two's play. High winds and darkening skies forced the umpires to halt play, leading to an early tea break. Earlier, India's star batter Rishabh Pant shattered former skipper MS Dhoni's record for most Test runs scored by an Indian wicketkeeper away from home. Pant scored a stroke-filled 63 to go past Dhoni. Pant has now scored 2534 runs as wicketkeeper away from home in Test cricket surpassing Dhoni's 2,496 runs. The list is led by former Pakistan captain Sarfaraz Ahmed, who made 2696 runs away from home in 52 Tests. Australia legend Adam Gilchrist is second with 2634 runs in 41 Tests away from home or at neutral venues. **<><><>**

**PARAS/NET/1743**

**BHUVNESH :: MADHVI DP-I 24.08.2026**

**VIJAYAWADA VP**

Vice President C. P. Radhakrishnan has described the development of India's first non-GMO high-expansion popcorn maize hybrid seed as a significant step towards self-reliance in agriculture and strengthening the country's home-grown innovation.

Launching the seed at the Gourmet Popcornica facility in Musunuru, Eluru district, Andhra Pradesh, today, the Vice President said India had for years depended on imported hybrid seed technology for high-quality popcorn maize. He said the new indigenous seed would help end this dependence and open opportunities for India to export popcorn products to global markets.

Mr. Radhakrishnan said the achievement reflected the

entrepreneurial strength of Indian farmers and appreciated Gourmet Popcornica and its leader Pattabhi Rao for building a home-grown enterprise into one of Asia's largest popcorn maize processors.

He said more than 17,500 farmers in eight states, cultivating nearly 40,000 acres, are now part of the popcorn value chain. He particularly appreciated the fact that these farming families were undertaking cultivation without taking loans for the activity.

Mr. Radhakrishnan appreciated Chief Minister N. Chandrababu Naidu's initiatives in agriculture and rural development. He expressed support for efforts to improve irrigation facilities across all districts and for the proposed linking of South Indian rivers.

The Vice President said farmers are the backbone of the nation and stressed that agriculture must become more technology-driven, innovative and profitable. He highlighted the contribution of agriculture to the national economy and appreciated Central Government initiatives such as PM-KISAN, PM Fasal Bima Yojana, Kisan Credit Card and Namo Drone Didi.

The Vice President said India, with its population of over 140 crore, cannot depend on imports for food security. He stressed that agriculture will continue to receive top priority and called for wider adoption of modern technology and innovation.

He said every seed sown today should become a seed of a stronger, self-reliant and developed India tomorrow.

The Vice President also felicitated farmers during the programme.

Governor S. Abdul Nazeer, Chief Minister N. Chandrababu Naidu, State Ministers and officials were present.

**ALLU MURLI/ Vijayawada/ MAIL/ 1323 HRS**

**NSDC- AI AND SKILL TRAINING**

The National Skill Development Corporation (NSDC) and Cultus Education have announced the launch of a nationwide cloud and Artificial Intelligence skilling initiative in collaboration with Amazon Web Services (AWS). The programme aims to provide foundational AI and cloud literacy to one lakh 50 thousand learners through AWS digital training content and to offer intensive, job-ready training to ten thousand participants through the AWS re/Start program. Skill Development and Entrepreneurship Minister Jayant

Chaudhary said the initiative reflects the vision of Viksit Bharat, where access to opportunities is not determined by geography or background. He noted that as India moves towards becoming a global hub for innovation, technology and talent, it is essential that country's youth in Tier 2 and Tier 3 towns also get the opportunity to equipped themselves with the skills needed for the jobs of the future. The initiative will cover all States and Union Territories, with special focus on youth in underserved communities.

## MEDICAL DEVICE REFORMS

The Government has undertaken key regulatory reforms in the medical device sector to promote Ease of Doing Business. Health and Family Welfare in a statement said that the reforms include amendments to the Medical Devices Rules, 2017 in three key areas. Simplification of provisions relating to outsourced sterilization of medical devices, introduction of uniform testing fees and inclusion of the European Union among recognized jurisdictions for waiver of clinical investigation requirements. The Ministry highlighted that the reforms are expected to simplify regulatory processes, reduce compliance costs, enhance transparency and predictability, and facilitate the timely availability of advanced and innovative medical devices in the country. It will also mark an important step towards strengthening the medical device regulatory ecosystem and promoting greater international regulatory convergence.